


**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో
మొదటి సలహాదారుడు

# మనము ప్రేమించు వారి కోసం సంతోషము

మనమందరము మనము ప్రేమించు వారి కోసం సంతోషాన్ని కోరతాము, మరియు వారికి సాధ్యమైనంత తక్కువ బాధను మనము కోరతాము. మోర్మన్ గ్రంథములో మనము సంతోషము—మరియు బాధ యొక్క వృత్తాంతములను చదివినప్పుడు, మన ప్రియమైన వారిని గూర్చి మనము ఆలోచించినప్పుడు మన హృదయాలు కదిలించబడతాయి. ఇక్కడ సంతోషము యొక్క కాలమును గూర్చి నిజమైన వివరణ ఉన్నది:

"మరియు ఇది జరిగెను, జనుల యొక్క హృదయములలో నివసించిన దేవుని యొక్క ప్రేమను బట్టి దేశమందు ఎట్టి వివాదము లేకుండెను.

"మరియు ఎట్టి అసూయలు, జగడములు, లేక అల్లర్లు, లేక జారత్వము లేక అబద్ధములు లేక హత్యలు, లేక ఏవిధమైన కాముకత్వము లేక యుండెను, మరియు నిశ్చయముగా దేవుని యొక్క హస్తము చేత సృష్టించబడిన, జనులందరి మధ్య అంత కంటే సంతోషము కలిగిన జనులుండలేదు."

తరువాత మనము చదువుతాము:

"మరియు వారెంత ధన్యులై యుండిరి! ఏలయనగా, వారి పనులన్నిటిలో, ప్రభువు వారిని ఆశీర్వదించెను, అవును, ఒక నూటపది సంవత్సరములు గతించిపోవు వరకు కూడ వారు ఆశీర్వదించబడిరి మరియు వర్ధిల్లిరి, మరియు క్రీస్తు నుండి మొదటి తరము గతించిపోయెను మరియు దేశమంతటిలో ఏ వివాదము లేకుండెను" (4 నీఫై 1:15–16, 18).

క్రీస్తు యొక్క ప్రియమైన శిష్యులు ఇతరుల కొరకు మరియు వారికై వారు అటువంటి దీవెన కొరకు ప్రార్థిస్తారు మరియు పని చేస్తారు. మోర్మన్ గ్రంథము యొక్క వృత్తాంతముల నుండి మరియు, మనలో అనేకమందికి మన స్వంత అనుభవము నుండి, సంతోషము యొక్క వరము పొందదగినదని మనకు తెలుసు. సంతోషము యొక్క బాట బాగా గుర్తించబడిందని మనకు తెలుసు. రక్షకుని దర్శనము తరువాత నీఫైయుల వలె, "దేవుని యొక్క ప్రేమ" మన హృదయాలలో నివసిస్తే తప్ప, సంతోషమును కాపాడుట అంత సులభమైనది కాదని కూడ మనకు తెలుసు.

దానిని సాధ్యము చేసిన చట్టమును వారు పాటించారు కనుక నీఫైయుల హృదయాలలో ఆ ప్రేమ ఉన్నది. ఆ చట్టము యొక్క సంక్షిప్తము సంస్కార ప్రార్థనలలో కనుగొనబడింది, అది మన ప్రేమగల పరలోక తండ్రికి హృదయపూర్వకమైన మనవితో ప్రారంభమైంది. మన వ్యక్తిగత రక్షకుని కొరకు పూర్తిగా విశ్వాసము మరియు లోతైన ప్రేమ నిండిన హృదయముతో మనము ప్రార్థన

చేస్తాము. ఆయన నామమును మనపై తీసుకొనుటకు, ఆయనను జ్ఞాపకముంచుకొనుటకు, మరియు ఆయన ఆజ్ఞలన్నిటిని పాటించుటకు నిజమైన ఉద్దేశముతో మనము ఒడంబడిక చేస్తాము. చివరిగా, త్రియేక దేవుని యొక్క మూడవ సభ్యుడైన పరిశుద్ధాత్మ, మన హృదయాలతో తండ్రి మరియు ఆయన ప్రియమైన కుమారునిని గూర్చి సాక్ష్యమిస్తూ, మనతో ఎల్లప్పుడు ఉంటుందని మనము విశ్వాసమును సాధన చేస్తాము. (సి మరియు ని 20:77, 79 చూడుము.)

పరిశుద్ధాత్మ యొక్క సహవాసముతో, మన హృదయాలు మారగలవు ఆవిధంగా మనము మన పరలోక తండ్రి మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క ప్రేమను కోరతాము మరియు స్వాగతిస్తాము. మన హృదయాలలో ఆ ప్రేమ యొక్క భావన కోల్పోయే విధానమున్నట్లుగా, దేవుని యొక్క ప్రేమ మన హృదయాలలోనికి తెచ్చు విధానము సులభమైనది. ఉదాహరణకు, ఎవరైనా పరలోక తండ్రికి తక్కువగా ప్రార్థన చేయటానికి లేక పూర్తి దశమభాగము చెల్లించకుండా లేక దేవుని వాక్యమును విందారగించుట లేక బీదవారు మరియు ఆకలిగొన్న వారిని నిర్లక్ష్యము చేయుటకు ఎన్నుకొనవచ్చు.

ప్రభువు యొక్క ఆజ్ఞలను పాటించకుండా ఉండు ఎంపిక ఏదైనా మన హృదయాలనుండి ఆత్మతొలగిపోవునట్లు చేయును. ఆ నష్టముతో, సంతోషము సన్నగిల్లుతుంది.

మన ప్రియమైన వారి కొరకు మనము కోరుకునే సంతోషము వారి ఎంపికలపై ఆధారపడును. ఒక బిడ్డను, ఒక పరిశోధకుడిని, లేక మన స్నేహితులను మనము ప్రేమించినంతగా, వారు తమ హృదయాలను తాకుటకు మరియు మార్చటానికి పరిశుద్ధాత్మ కొరకు యోగ్యులగునట్లు, ఆజ్ఞలను పాటించుటకు మనము వారిని బలవంతము చేయలేము.

కనుక మనమివ్వగల శ్రేష్టమైన సహాయము మనము ప్రేమించువారిని నడిపించేది ఏదైన వారి స్వంత ఎంపికలపైగా కావలికాయుట. మీరు ఇవ్వగల ఆహ్వానముతో ఆల్మా దానిని చేసాడు.

"మీరు సహించ గలిగిన దాని కంటే అధికముగా మీరు శోధింపబడకుండునట్లు, దేవుని ఎదుట మిమ్మును మీరు తగ్గించుకొని మరియు ఆయన పరిశుద్ధ నామమున ప్రార్థన చేసి మరియు కనిపెట్టి మరియు నిరంతరము ప్రార్థించుచుదురని మరియు వినయముగల వారు, సాత్వీకులు, లోబడువారు, సహనము గలవారిగా, ప్రేమ మరియు సమస్త దీర్ఘశాంతము గలవారై ఆ విధముగా పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడవలెనని కోరుచున్నాను;

"మీరు అంత్య దినమున పైకి లేపబడి మరియు ఆయన విశ్రాంతి లోనికి ప్రవేశించునట్లు, ప్రభువు నందు విశ్వాసము కలిగి, మీరు నిత్యజీవమును పొందుదురను ఒక నిరీక్షణను కలిగి మీ యొక్క హృదయముల యందు ఎల్లప్పుడు దేవుని యొక్క ప్రేమను కలిగియుండవలెను" (ఆల్మా 13:28–29).

మీరు ప్రేమించువారు శాశ్వతమైన సంతోషమునకు మార్గమును ఎన్నుకొనుటకు ప్రేరేపించబడిన ఆహ్వానమును అంగీకరిస్తారని నేను ప్రార్థిస్తున్నాను.

---

**ఈ సందేశము నుండి బోధన**

జీవితములో మనము అనుభవించు సంతోషము మనము చేయు నిర్ణయాలపై ఆధారపడతాయని అధ్యక్షులు ఐరింగ్ బోధించారు. ఈ సందేశమును మీరు చర్చించినప్పుడు, ఆ సంతోషము యొక్క మార్గమునకు మనల్ని నడిపించుటకు మనము ఎంపిక చేయగల అధ్యక్షులు ఐరింగ్ చెప్పిన విషయాలపై దృష్టిసారించుటకు ఆలోచించుము (ప్రార్థించుట, పనిచేయుట, విశ్వాసము సాధన చేయుట, మరియు నిజమైన ఉద్దేశముతో మనల్ని మనము ఒడంబడిక చేసుకొనుట). "శాశ్వతమైన సంతోషమునకు మార్గమునకు" వారిని సరిగా నడిపించునట్లు వారు తీసుకొనుటకు ఇష్టపడు రెండు లేక మూడు చర్యలను వ్రాయుటకు మీరు బోధించువారిని మీరు ఆహ్వానించగలరు.

## యువత

# సంతోషమునకు నడిపించు చర్యలు

"మన ప్రియమైన వారి కొరకు మనము కోరుకునే సంతోషము వారి ఎంపికలపై ఆధారపడును" అని అధ్యక్షులు ఐరింగ్ బోధిస్తున్నారు.

నీఫై, లేమన్, మరియు లెముయేల్ యొక్క మాదిరులనుండి ఆ ఎంపికల ప్రభావమును గూర్చి

మీరు చదవగలరు. లేమన్, మరియు లెముయేల్ సణిగారు మరియు ఆజ్ఞలను పాటించుటకు ఇష్టపడలేదు (1 నీఫై 2:12 చూడుము). ఫలితంగా, వారు మరియు వారి వంశస్థులు శపించబడ్డారు మరియు ప్రభువు సన్నిధి నుండి కొట్టివేయబడ్డారు (2 నీఫై 5:20–24 చూడుము). నీఫై ఆజ్ఞలకు విధేయుడగుటకు ఎన్నుకున్నాడు (1 నీఫై 3:7 చూడుము), మరియు దాని వలన, అతడు మరియు అతని జనులు "సంతోషకరమైన విధముగా జీవించారు" (2 నీఫై 5:27).

నీతిగా ఉండుటకు మరియు సంతోషముగా ఉండుటకు మీరు ఎంపిక చేయవచ్చు. కాని మీ చుట్టూ ఉన్న జనులు దుఃఖము లేక అసౌకర్యమునకు నడిపించునట్లు బలహీనమైన ఎంపికలు చేయవచ్చు. ఆ నిర్ణయాలు చేయుట వారివి కాగా, మీ మాదిరి మేలు కొరకు వారి ఎంపికలను ప్రభావితం చేయగలదు. మీ ఎంపికలను ఇతరులకు సంతోషమును ఎలా తెస్తాయి? మీ చుట్టూ ఉన్నవారిని మంచిగా ప్రభావితం చేయగల వేర్వేరు విధానములను మీ కుటుంబముతో చర్చించుము మరియు సంతోషమును అనుభవించుటకు వారికి సహాయపడుము.

## పిల్లలు

# దయ సవాలు

యేసు అమెరికాలోని జనులను దర్శించినప్పుడు, వారు ఒకరినొకరు ప్రేమించి మరియు దయకలిగియుండమని ఆయన వారికి బోధించాడు. యేసును అనుసరించుటకు మరియు ఇతరులను ప్రేమించుటకు మీరేమి చేయగలరు? ఇక్కడ కొన్ని ఆలోచనలున్నాయి. మీరు ముందుకు వెళ్ళినప్పుడు, ప్రతీ సవాలును గుర్తించుము.

- ☐ విచారముగా ఉన్న ఒకరిని నేను కౌగలించుకొనగలను.
- ☐ రహస్యముగా ఒకరికి నేను సేవ చేయగలను.
- ☐ దయ కలిగియుండుట గురించి సమావేశ ప్రసంగమును నేను చదవగలను లేక చూడగలను.
- ☐ నా కుటుంబము కొరకు నేను ఒక ప్రాథమిక పాట పాడగలను.
- ☐ ఒంటరిగా కనబడు ఒకరివైపు నేను చిరునవ్వు నవ్వగలను.
- ☐ నేను ____________________
- ☐ నేను ____________________

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *First Presidency Message, January 2016* యొక్క అనువాదము. Telugu. 12861 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. కుటుంబమును గూర్చి సిద్ధాంతమును గ్రహించుట దర్శించు బోధన ద్వారా మీ కావలి కాయువారిని ఏవిధంగా దీవించును?ఎక్కువ సమాచారము కొరకు, చూడుము *reliefsociety.lds.org.*

1995 లో ప్రధాన ఉపశమన సమాజ సమావేశములో, అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ (1910–2008) "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన," మొదట చదివినప్పుడు, యువతుల ప్రధాన అధ్యక్షురాలు బోన్నీ ఎల్. ఆస్కార్‌సన్ ఇలా అన్నారు: "ఈ బయల్పాటు చేయబడిన పత్రము యొక్క స్పష్టత, సరళత, మరియు సత్యము కొరకు కృతజ్ఞత కలిగియున్నాము మరియు విలువ కలిగియున్నాము. . . . కుటుంబముపై ప్రకటన లోకము యొక్క వేదాంతములను విమర్శించుటకు ప్రమాణముగా మారింది, మరియు నియమించబడిన సూత్రములు . . . దాదాపు 20 సంవత్సరాల క్రితం దేవుని యొక్క ప్రవక్త చేత అవి మనకివ్వబడినప్పుడు ఉన్నట్లుగా నేడు యధార్ధముగా ఉన్నవి."[1]

"కుటుంబము ప్రకటన నుండి," "మనము, 'మర్త్యత్వమునకు ముందు లోకములో ఆత్మ కుమారులు మరియు కుమార్తెలు తమ నిత్య తండ్రియైన దేవుని ఎరిగియున్నారు మరియు ఆరాధించారని,'" నేర్చుకున్నామని ప్రధాన ఉపశమన సమాజ అధ్యక్షత్వమునందు మొదటి సలహాదారిణి, కారోల్ ఎమ్. స్టీఫెన్స్ చేర్చారు. . . .

". . . మనము దేవుని యొక్క కుటుంబమునకు చెందియున్నాము మరియు అవసరమైయున్నాము."[3]

తల్లిదండ్రులు తమ గృహాలు మరియు తమ కుటుంబాలను కాపాడుకోవాల్సి వచ్చిన కాలములో మనము జీవిస్తున్నాము. "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన," మనల్ని నడిపించగలదు.

### *అదనపు లేఖనాలు*

మోషైయ 8:16–17; సిద్ధాంతము మరియు నిబంధనలు 1:38

### *జీవిస్తున్న వృత్తాంతములు*

"విశ్వాసము, ఓపిక, మరియు ప్రేమ వంటి దైవిక లక్షణాలు వృద్ధి చేయుటకు కుటుంబ అనుబంధాలు సహాయపడతాయని ప్రకటన ఆమెకు బోధించిందని, టావో యువాన్ స్టేకు, టావో యువాన్ మూడవ వార్డు నుండి లీ మై చెన్ హో చెప్పింది. 'ప్రకటన ప్రకారము నన్ను నేను మెరుగుపరచుకొనుటకు ప్రయత్నించినప్పుడు, నేను నిజమైన సంతోషమును అనుభవించగలను,' అని ఆమె చెప్పింది."[4]

మొదటిసారి ప్రకటన చదవబడినప్పుడు హాజరై మరియు తరువాత ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షత్వములో సలహాదారిణిగా సేవ చేసిన బర్బారా థాంప్సన్, అన్నారు: "నాకు వివాహము కాలేదు మరియు పిల్లలు లేరు కనుక (కుటుంబ ప్రకటన) నాకు అంతగా సంబంధించదని ఒక క్షణము నేను అనుకున్నాను. కాని దాదాపు అంతే త్వరగా, నేను అనుకున్నాను, 'కాని అది నాకు సంబంధించినది. నేను ఒక కుటుంబము యొక్క సభ్యురాలిని. నేను ఒక కుమార్తెను, ఒక సహోదరిని, ఒక చిన్నమ్మ, బంధువురాలిని, మేనకోడలిని, మరియు మనుమరాలిని. . . . నేను నా కుటుంబము యొక్క జీవిస్తున్న ఏకైక సభ్యురాలిని అయినప్పటికిని, నేను ఇంకను దేవుని యొక్క కుటుంబ సభ్యురాలిని.'"[5]

**వివరణలు**

1. Bonnie L. Oscarson, "Defenders of the Family Proclamation," *Liahona,* May 2015, 14–15.
2. "The Family: A Proclamation to the World," *Liahona,* Nov. 2010, 129.
3. Carole M. Stephens, "The Family Is of God," *Liahona,* May 2015, 11.
4. Nicole Seymour, "'The Family: A Proclamation to the World' reaches 10-Year Milestone, *Liahona,* Nov. 2005, 127.
5. Barbara Thompson, in *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 148.

## దీనిని ఆలోచించుము

"కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" పత్రము మన కాలము కొరకు ఏవిధంగా ఉన్నది?

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/15. అనువాద ఆమోదము: 6/15. Translation of *Visiting Teaching Message,* January 2016 యొక్క అనువాదము, Telugu. 12861 421.